# కబ్జాదారులను గెలిపిస్తే భూములుంటయా?

- కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంటు కోతలే..
- అభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటున్నది
- నాలుగున్నరేళ్లలో ఎంపీ బండి సంజయ్ ఏనాడైనా కనిపించాడా?
- బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్


కరీంనగర్: 6వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్, పక్కన మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, నవంబర్ 15 : భూ కబ్జాదారులను గెలిపిస్తే భూములు ఉండవని, ప్రభుత్వ భూములు మిగలవని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థిపై ఇప్పటికే అనేక భూ కేసులున్నాయని, అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే ప్రజల భూములు మిగలవని సూచించారు. మరోవైపు నగరంలో తాము అభివృద్ధి చేస్తుంటే బీజేపీ మాత్రం వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నదని మండిపడ్డారు. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఈ నాలుగున్నరేళ్లలో ఏరోజైనా మనకు కనిపించారా? అని ప్రశ్నించారు. నగరాభివృద్ధి కోసం ఒక్క రూపాయైనా తీసుకువచ్చారా? అని నిలదీశారు. ఇప్పటికే ఆయనను ఎంపీగా గెలిపించి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని, అలాంటి వ్యక్తి ఇప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ఓటు వేద్దామా? అని, దీని వల్ల నగరంలో అభివృద్ధి ముందుకు సాగుతుందా? అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 60 ఏళ్ల దరిద్రం పోయేలా అభివృద్ధి చేశామన్నారు. గతంలో నగర రోడ్లు గుంతలు పడి వాహనాలు వెళ్లే పరిస్థితి ఉండేది కాదని, కానీ ఇప్పుడు అన్ని రోడ్లూ సుందరంగా మారాయన్నారు. ప్రతి ఇంటికీ ప్రతి రోజూ మంచినీటి సరఫరా జరుగుతున్నదని, రాత్రిళ్లు వీధిదీపాల వెలుగుల్లో నగరం జిగేల్‌మంటుందన్నారు. ఈ అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి వారిని గెలిపిస్తే ఇప్పుడు వస్తున్న కరెంటు రాకుండా పోతుందని, మళ్లీ తాగునీటికి తిప్పలు పడే పరిస్థితి వస్తుందన్నారు. అభివృద్ధి ఆగిపోతుందన్నారు. నగరం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కేసీఆర్ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టవద్దని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి వారిని గెలిపిస్తే ఇప్పుడు వస్తున్న కరెంటు రాకుండా పోతుందని, మళ్లీ తాగునీటి కోసం తిప్పలు పడే పరిస్థితి వస్తుందన్నారు. అభివృద్ధి ఎక్కడిక్కడ ఆగిపోతుందన్నారు. మరింతగా అభివృద్ధి సాధించాలంటే మరోసారి కేసీఆర్ సీఎం కావాల్సినా అవసరం ఉందన్నారు. ఈ ప్రచారంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు కోల మాలతి సంపత్, ఆకుల పద్మ, నేతికుంట యాదయ్య, నాయకులు బాలు, మిర్యాల్‌కర్ నరేందర్, అయిలయ్య, రాము పాల్గొన్నారు.


ప్రచారానికి తరలివచ్చిన మహిళలు, ప్రజలు

# బీఆర్ఎస్ జోష్‌కు ప్రతిపక్షాలు బేజారు


నారాయణపూర్‌లో స్థానిక యువకులతో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్

- సంక్షేమం కావాలా? స్కాముల కాంగ్రెస్ కావాలా?
- ఆ పార్టీని నమ్మితే అరిగోస పడుతం
- కడుపులో పెట్టుకుని కాపాడుకునే నాయకుడు సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధర మండలంలో ఎన్నికల ప్రచారం

గంగాధర, నవంబర్ 15: ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే బీఆర్ఎస్ కావాలా? స్కాములు చేసే కాంగ్రెస్ కావాలా? మీరే ఆలోచించుకుని నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రజలకు సూచించారు. మండలంలోని నారాయణపూర్, నాగిరెడ్డిపూర్, లక్ష్మీదేవిపల్లి, ర్యాలపల్లి, చెర్లపల్లి(ఆర్), లింగంపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే కర్నాటక రాష్ట్ర రైతుల మాదిరిగా అరిగోస పడుతామని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాత్రి పొలం కాడికి పోవడానికి రైతులు మళ్లీ టార్చి లైట్లు కొనుక్కోవాలన్నారు. ఐదు గ్యారంటీలతో కర్నాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా చేతులెత్తేసిందన్నారు. కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతు బంధును బంద్ చేయాలని ఈసీకి లేఖ రాశారని మండిపడ్డారు. 'జన్‌ధన్ ఖాతా కోలో హమ్ ధన్ ధన్ పంద్రా లాక్ దాలేంగే' అన్న ప్రధాని మోదీ 15 పైసలు కూడా జమచేయలదేని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి, బీసీ బంధు అందజేస్తామన్నారు. ప్రజా సంక్షేమాన్ని కాక్షించే సీఎం కేసీఆర్‌ను మరచిపోవద్దని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త జైపాల్‌రెడ్డి, ఎంపీపీ శ్రీరాం మధుకర్, సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు ఎండీ నజీర్, పంజాల లక్ష్మి, తాళ్ల విజయలక్ష్మి రవి, తోట పద్మ నాంపెల్లి, మడ్లపెల్లి గంగాధర్, వేముల దామోదర్, ఎంపీటీసీలు ఎగుర్ల మల్లమ్మ, ద్యావ మధుసూదన్‌రెడ్డి, అట్ల రాజిరెడ్డి, గంగాధర భాగ్యలక్ష్మి, నాయకులు పంజాల అంజనేయులు, రామిడి సురేందర్, వంగల మల్లికార్జున్, సుంకె నల్ల నరోత్తంరెడ్డి, గర్వంధుల పర్శరాములు, పొన్నం రాములు, అనిల్, మడ్లపెల్లి రమేశ్, వాసాల గంగాధర్, ఇరుగురాల రవి పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లలో మగ్గుతం
- బీజేపీ ఇక్కడ వచ్చేది లేదు.. సచ్చేది లేదు
- ఈటల పైసా పనైనా చేసిండా?
- రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ గెలవడం ఖాయం
- హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- జమ్మికుంటలో ప్రచారం


మడిపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట, నవంబర్15 : ''పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ అభివృద్ధి.. సంక్షేమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టింది. ఆకుపచ్చని తెలంగాణగా మార్చింది. దేశానికే దిక్సూచిగా నిలిపింది. రాష్ట్రంలో బీఆర్ఎస్ రావడం ఖాయం. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆరే ఉంటరు. హుజూరాబాద్‌లో వేరే వాళ్లను గెలిపిస్తే లాభం ఉండదు. గులాబీ జెంగానే ఎగరాలి. రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి చేసుకుందాం. కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లలో మగ్గుతం. బీజేపీ ఇక్కడ వచ్చేది లేదు.. సచ్చేదీ లేదు. ఉప ఎన్నికల్లో గెలిచిన ఈటల రాజేందర్ పైసా పనిచేయలే. మనల్ని చూడలే. నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి.. మీ ఇంటి బిడ్డగా సమస్యలన్నీ పరిష్కరిస్తా..' అని బీఆర్ఎస్ హుజూరాబాద్ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని అంకుశాపూర్, మడిపల్లి గ్రామాల్లో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రచారం చేశారు. సాయంత్రం మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్(15వ వార్డు), కృష్ణాకాలనీ(26,27,28వ వార్డు)లో కార్నర్ మీటింగ్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడిచిన రెండేళ్లుగా ప్రజల మధ్యనే తిరుగుతున్నానని, ప్రజాసమస్యలన్నీ తన సమస్యలుగా భావిస్తూ పనిచేస్తున్నానని చెప్పారు. తన మీద పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, తన కూతురు, భార్యపై మహిళలని చూడకుండా అవహేళన చేసే నాయకులకు గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఉప ఎన్నికల్లో గెలిచిన ఈటల రాజేందర్ ప్రజలను ఎందుకు కలవడం లేదని ప్రశ్నించారు. ఆయనకు రాజకీయం, స్వలాభం తప్ప వేరే ధ్యాసలేదని ఆరోపించారు. ఉప ఎన్నికలో గెలచి రెండేళ్లయినా ఒక్క పని కూడా చేయని ఈటల, మళ్లీ గెలిచి ఏం చేస్తాడని ప్రశ్నించారు. సాను భూతి అవసరం లేదని, అభివృద్ధి ఒక్కటే మనకు కావాలని సూచించారు. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినీరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు రాజిరెడ్డి, పరుశరాములు, కౌన్సిలర్లు రమేశ్, రాము, భాస్కర్, దీప్తి-కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఈటల మాటలు బూటకం

ఉప ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పిండు. గెలిచిండు. ఒక్క రూపాయైనా కేంద్రం నుంచి తెచ్చిండా?. అభివృద్ధి చేసిండా?. చెప్పాలె. చర్చ పెట్టాలె. ఈటలవన్నీ మాయ మాటలు. బూటకపు మాటలు చెప్తడు. అతడి మాటలు నమ్మొద్దు. ఆయతో ఒక్క పని కూడా కాదు. అతడిని గెలిపిస్తే నష్ట పోతాం. దేశంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నది. కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతున్నది. రానున్న రోజుల్లో ప్రతీది ప్రైవేటీకరణ చేస్తుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోతాయి. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాత రోజులే వస్తాయి. ప్రజలు, రైతుల ఇబ్బందులు పడుతరు. కర్ణాటకలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్రు. కాంగ్రెస్, బీజేపీని నమ్మి ఆగం కావద్దు. బీఆర్ఎస్‌కే పట్టంగట్టండి.

**- రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్**


మంగళ హారతులతో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయికి స్వాగతం పలుకుతున్న మహిళలు

# కాంగ్రెస్‌వి బూటకపు హామీలు

- ఆ పార్టీని నమ్మితే కష్టాలు కొనితెచ్చుకోవడమే
- సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- బీఆర్ఎస్ మానకొండూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్/ తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 15 : కాంగ్రెస్ పార్టీవన్నీ బూటకు హామీలని, ఆ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మితే అంతా ఖతమేనని మానకొండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దుయ్యబట్టారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పోలంపల్లి, మల్లాపూర్, నర్సింగాపూర్ గ్రామాలు, రాత్రి రామకృష్ణకాలనీ, పర్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మితే మోసపోతామని, వెలుగులు నింపే బీఆర్ఎస్ కావాలా? చీకట్లు తెచ్చే కాంగ్రెస్ కావాలా? ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. 60 యేండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకోవడమేనని సూచించారు. రైతుబంధు, రుణమాఫీ ఆపాలని చూసిన కాంగ్రెస్ నాయకులకు కర్రుకాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు రాగానే కవ్వంపల్లి గ్రామాల్లోకి వస్తున్నాడని, కరోనా సమయలో ఎందుకు రాలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఊళ్లలో తిరుగుతున్నాడని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. తాను అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదించాలని, ఈ నెల 20న సీఎం కేసీఆర్ హాజరవుతున్న ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మల్లాపూర్ పోలంపల్లి, నర్సింగాపూర్ సర్పంచులు, ఎంపీటీసీలు మామిడి సతీశ్, బుజ్జ తిరుపతి, తోట మమత మధు, పుప్పాల కనకయ్య, గట్టుదుద్దెనపల్లి సహకార సంఘం చైర్మన్ అనభేరి రాధాకిషన్‌రావు, ఆత్మ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, గుజ్జుల రవీందర్‌రెడ్డి, మీసాల అంజయ్య, ముప్పిడి సంపత్‌రెడ్డి, కిన్నెర సారయ్య, ప్రణీత్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, రాజేశ్ పాల్గొన్నారు.